BHARATH SAMACHAR DIGITAL

20, డిసెంబర్ 2025, శనివారం

భారత్ సమాచార్

# కర్నూలు జిల్లాలో సుపరిపాలన వారోత్సవాలు ప్రారంభం



**భారత్ సమాచార్, కర్నూలు జిల్లా**: ఈ నెల 19 నుంచి 25 వరకు సుపరిపాలన వారోత్సవాలు (Good Governance Week) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. గ్రామాల వైపు పరిపాలన కార్యక్రమంలో భాగంగా, అన్ని మండల కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రత్యేక డెస్కులు ఏర్పాటయ్యాయి. ప్రజలకు నాణ్యమైన సేవలు చేరవేయడమే ఈ వారోత్సవాల ముఖ్య లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ డెస్కులను ఉపయోగించి ప్రజలు తమ సమస్యలు సమర్పించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

© 2025 Bharath Samachar